www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -221 గురువారం13 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా

# చర్యలు తీసుకోవద్దు

### కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా

**కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని పిటిషన్**

**పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్ జోషి, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్ రావు**

**ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు**

**ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3 వారాల సమయం**



హైదరాబాద్ **నవంబర్ 12ప్రజావినికిడి,**
కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మోయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది.
ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం మిగతా 2లో.

## సిడబ్లుసి పర్యవేక్షణలో కాళేశ్వరం పునరుద్ధరణ



* డబ్లూసి పర్యవేక్షణలో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలు అయిన మేడిగడ్డ, సుందిళ్ళ,అన్నారం బ్యారే జ్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని మిగతా 2లో.

# దర్యాప్తు ముమ్మరం

**భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ...**

**ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ**

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష –దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ**

న్యూఢిల్లీ, **నవంబర్ 12ప్రజావినికిడి,**
భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మిగతా 2లో.



## మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం

**భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు**

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం**

**నవంబర్ 12ప్రజావినికిడి,**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మిగతా 2లో.



## రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్

**వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం-3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు**

**రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష**

హైదరాబాద్ **నవంబర్ 12ప్రజావినికిడి,**
వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మిగతా 2లో.



# సిఎంకు ,నాకు మధ్య గ్యాప్ లేదు

**మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది**

**మంత్రి పదవి కోసం తానెప్పడూ అడగలేదు**


**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ**

హైదరాబాద్ **నవంబర్ 12ప్రజావినికిడి,**
సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. మిగతా 2లో.



## తప్పు చేశా.. క్షమించండి

బె ట్టింగ్ యాప్‌లకు ప్రచారంపై సినీనటుడు ప్రకాష్ రాజ్ 2లో.



## మేడారంలో మంత్రుల పర్యటన

**పనులను పర్యవేక్షించిన మంత్రులు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు**



2లో.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

**ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం**

**కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం**

**ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు**

**జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు**

నల్లగొండ**నవంబర్ 12ప్రజావినికిడి,** తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. మిగతా 2లో.



## నాగార్జున గారూ క్షమించండి

**నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా**

**లెంపలు వేసుకున్న కొండా సురేఖ**



2లో.

# దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. “ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం” అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ**

మరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. “దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం” అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు.

ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

# తప్పు చేశా.. క్షమించండి

## బె ట్టింగ్ యాప్‌లకు ప్రచారంపై సినీనటుడు ప్రకాష్ రాజ్

హైదరాబాద్ **నవంబర్ 12ప్రజావినికిడి,** : బెట్టింగ్ యాప్‌లకు ప్రమోట్ చేసి తప్పు చేశానని, తనని క్షమించాలని, మరోసారి అలాంటి పొరపాటు చెయ్యనని ప్రముఖ సినీనటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులో సిట్ విచారణకు ప్రకాషరాజ్ బుధవారం హాజరయ్యారు. దాదాపు గంట సేపు ప్రకాషరాజ్‌ను ప్రశ్నించిన సిట్ అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. సిట్ విచారణ అనంతరం ప్రకాషరాజ్ విలేకరులతో మాట్లాడారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసి తప్పు చేశానని, ప్రజలు క్షమించాలని, మరోసారి ఇలాంటి పొరపాటు చేయనని అన్నారు. ఓ యాప్ ప్రమోషన్‌కు సంబంధించి 2016లో ఒప్పందం చేసుకొని ప్రచారం చేశానని, ఆ యాప్ తర్వాత బెట్టింగ్ యాప్‌గా మారిందని తెలిపారు. ఆ విషయం తెలిసి వెంటనే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నానని వివరించారు. ఆ ఒప్పందానికి సంబంధించి సిట్ అధికారులు అడిగిన వివరాలను అందజేశానని చెప్పారు. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల్లో ఎంతోమంది యువత పెద్ద ఎత్తున డబ్బు పెట్టి నష్టపోతున్నారని, ఫలితంగా వారి కుటుంబాలు కష్టాలు పడుతున్నాయని ప్రకాషరాజ్ పేర్కొన్నారు. కష్టపడకుండా ఉచితంగా వచ్చే డబ్బు ఆశించవద్దని, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. కాగా, బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి నమోదైన రెండు కేసులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులకు సంబంధించి సినీ ప్రముఖులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాష్ రాజ్ తదితరులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే.

# మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు.వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

(మొదటి పేజీ తరువాయి)

ా ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్-ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు.

నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

# సిఎంకు ,నాకు మధ్య గ్యాప్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపా÷–టగ్గ÷ంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు

చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

# కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చేందుకు పిటిషనర్లకు 3 వారాల సమయం

కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మొయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది.

ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు నలుగురు పిటిషనర్లకు మరో మూడు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు కేసులో అంతకు ముందు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో జనవరి రెండో వారానికి మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.

## సిడబ్లుసి పర్యవేక్షణలో కాళేశ్వరం పునరుద్ధరణ

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర జలవనరుల సంఘంతో సమన్వయం చేసుకుని శాస్త్రీ య పద్ధతుల్లో పునరుద్ధరించేందుకు సన్నాహాలు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెద్ద ఎత్తు న ప్రజాధనంతో నిర్మించిన ఈ బ్యారేజ్ లను వినియోగంలోకి తెచ్చేందుకు వాటిని శాస్త్రీయ పద్ధతి లో పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ కూలిపోవడానికి సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్ లలో లీకేజీ లకు తప్పుడు నిర్ణయాలు, సాంకేతిక లోపాలే ప్రధాన కారణమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, న్యాయ కమిషన్ స్పష్టంగా పేర్కొన్నాయని ఆయన తెలిపారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ పై కుడా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అర్హత కలిగిన స్వతంత్ర సాంకేతిక సంస్థలను నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర జలవనరుల సంఘం సూచనలను పరిగణనలోకి తీసుకుని కొత్త డిజైన్లను రూపొందించాలని నిపుణులను అదేశించామన్నారు. ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఐఐటి అనుబంధ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పూణే లోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ద్వారా జియో ఫిజికల్ ,హైడ్రాలిక్ టెస్ట్ లు నిర్వహించి నష్టం విలువ అంచనా వేసి పనుల పునరుద్ధరణకు అంకురార్పణ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా కురిసిన భారీ వర్షాలతో నీరు చేరుకుందని,15 నుండి 20 రోజులలో నీరు తగ్గిన వెంటనే పరీక్షలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

# నాగార్జున గారూ క్షమించండి

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

## లెంపలు వేసుకున్న కొండా సురేఖ

హైదరాబాద్ **నవంబర్ 12ప్రజావినికిడి,** : ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు.ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

నిఘా నిరంతరం ఉండేలా యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్,౹÷÷–ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

## పనులను పర్యవేక్షించిన మంత్రులు

## భక్తులకు ఇబ్బంది లేకుండా

## సకాలంలో పూర్తికి చర్యలు

ములుగు, **నవంబర్ 12ప్రజావినికిడి,** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ



అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని

మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

## యువత కొత్త ఆలోచనలతో రావాలి

## మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

హైదరాబాద్**నవంబర్ 12ప్రజావినికిడి,** : యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం13 నవంబర్ 2025

# చిన్నారుడి పై వీధి కుక్కల దాడి..

**ఈ దాడిలో ఎడమ కన్నును కోల్పోయిన బాలుడు..**

**నాగులపల్లి గ్రామంలో వెలుగుచూసిన ఘటన..**

**విధి కుక్కల పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులఆవేదన..**

**కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బాలుడి తల్లిదండ్రులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఇంటి గేట్లో కుక్కలుండటం షరా మామూలే. గల్లీలో గ్రామ సింహాలు గ్రూపులుగా సంచారించడం ప్రస్తుతం నయా ట్రెండ్ గా మారిపోయింది. గ్రామాల్లో కుక్కల బెడదా నుండి కాపాడండి మహాప్రభు అంటూ సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికే పలు చోట్ల శూనకల దాడులు జగిగిన ఎలాంటి దిద్దుబాటు చర్యలు తీసుకోకపోవడం తీరా నష్టం జరిగాక గానీ స్పందించకపోవడం ఎలాంటి ముందస్తు చర్యలకు ఉపక్రమించడం సంబంధిత శాఖ డోళ్ళతనానికి నిదర్శనమే ఈ కుక్కల గుంపులు సంచారం అంటూ గ్రామస్థులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఫరూఖ్ నగర్ మండల పరిధిలో నాగులపల్లి గ్రామంలో జనార్దన్ జ్యోతి దంపతుల కుమారుడు రీత్విక్ (3) ఇంట్లో ఆడుకుంటూ ఇంటి నుండి బయటకు రావడంతో ఒక్కసారిగా కుక్కలు బాలుడు పై దాడి చేశాయి. బాలుడు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి కుక్కలను తరిమికొట్టారు. ఈ దాడిలో బాలుడు రూత్విక్ ఎడమ కన్నుకు తీవ్రంగా గాయమైంది. హుటాహుటిన షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లడంతో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండడంతో హైదరాబాద్ సరోజినీ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలుడి కన్నుకు ఆపరేషన్ చేశారు. ఈదాడిలో బాలుడికి ఎడమ కన్ను పూర్తిగా కోల్పోయాడు అని డాక్టర్ ను తెలియజేయడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వేరేక చోటు నుండి కుక్కలను పట్టుకొచ్చి మా గ్రామంలో వందల సంఖ్యలో కుక్కలను వదిలిపెట్టారని చిన్నారులు ఒంటరిగా ఉంటే కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. వీధి కుక్కలని కట్టడి చేయాలంటే ప్రజలకు తలకు మించిన భారంగా మారింది ఇలాంటి ఘటనలు మరెన్ని పునరావృత్తం అవ్వుతాయోనని గ్రామస్థులు భయందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కలని పట్టుకుపోవాలని నాగులపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టిఎన్జీవోస్ లో 25న క్యాన్సర్ అవగాహన



**ప్రజావినికిడి, (నాంపల్లి):**
హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీవోస్ ఉద్యోగినుల కోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన సదస్సును ఈ నెల 25న హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.ఎం హుస్సేనీ, టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కూరాడి శ్రీనివాస్ లతో కలసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారమ్ జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్జీఓ యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి నివారించదగిన వ్యాధులపై మహిళా ఉద్యోగినులకు అవగాహన కల్పించడం అనేది ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలిమెట్టు అన్నారు. టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా కమిటీ కేవలం హక్కుల కోసమే కాకుండా,ఆరోగ్య భద్రత కోసం కూడా పాటుపడటం రాష్ట్రంలోని ఇతర యూనియన్లకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నవంబర్ 25న నిర్వహించే కార్యక్రమానికి మహిళా ఉద్యోగినులు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలితెలిపారని. అనంతరండా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులు తమ పని ఒత్తిడిలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని, ముఖ్యంగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. సరైన సమయంలో అవగాహన స్క్రీనింగ్ ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఈ అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తూ, ఉద్యోగినులందరూ విధిగా ఈ క్యాంప్కు హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో టీఎన్జీఓ సెంట్రల్ యూనియన్ కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, కొండల్ రెడ్డి,ఉమా, సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు శైలజ, హైదరాబాద్ జిల్లా యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, ఖాలెద్ అహ్మద్, శంకర్,వైదిక్ శస్త్ర, శ్రీధర్,ముఖీమ్ ఖురేషీ, పిఆర్వో వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు..







**ప్రజావినికిడి,(నాగోల్):** బుధవారం రోజు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు అయిన సందర్భంగా, స్థల కేటాయింపు అదేవిధంగా భవన నిర్మాణ అనుమతి ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మార్వో పవాల్ సింగ్ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతల సురేందర్ యాదవ్, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణం అత్యంత అవసరమని, ఈ భవనం నిర్మాణం పూర్తి అయితే కాలనీ ప్రజలకు సామూహిక కార్యక్రమాలు, సమావేశాలు,సాంస్కృతిక కార్యక్రమాలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,జనరల్ సెక్రటరీ విష్ణు చారి, సభ్యులు సైదులు, ఎల్లయ్య ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బుధవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతన రోడ్లు,కరెంటు స్తంభాలు,వీధి దీపాలు అలాగే కొంతమేర భూగర్భ డ్రైనేజీ పనుల కొరకు నిధులు మంజూరు చేసే విధంగా సహకరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలో కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,విద్యుత్ ఏఈ శివకుమార్, కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,ట్రెజరర్ రవీందర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి నాగమణి, ప్రసాద్,భూపతి రెడ్డి, సలహాదారులు పుష్పాలు రెడ్డి, హనుమంత్ రెడ్డి, శేఖర్,కృష్ణారెడ్డి పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం సూపర్వైజర్ శ్రీకాంత్ మరియు తదితరులు ఉన్నారు.

# పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాలు

**త్రిబుల్ వన్ జీవోను తుంగలో తొక్కి బహుల అంతస్తుల భవనాలు..**

**కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు..**

**లోగుట్టు పెరమాలుకు కెరక..**



**ప్రజావినికిడి,(శంషాబాద్):**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలో ఇష్టానుసారంగా 111 జీవో ఉన్న ఎలాంటి పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలాంటి విషయాలను గతంలో మున్సిపల్ అధికారులకు అదేవిధంగా స్థానిక మండల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చర్యలు లేవు మున్సిపల్ కమిషనర్ అలాగే మండల అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని కావున పై అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికిని పట్టించుకోవడం లేదు అందువలన జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో అలాగే హైడ్రా లో ఫిర్యాదు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం..

**వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్.. - హక్కుల సాధనకు ఉద్యమంలా పోరాడుదాం..**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం.సైదులు..**

**జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటన.. - షాద్ నగర్ జర్నలిస్టులకు మరికొందరికి అవకాశం..**





**ప్రజావినికిడి, (షాద్ నగర్):**
జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండాపకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైలు సైదులు ప్రకటించారు.

**కమిటీలో షాద్ నగర్ జర్నలిస్టులకు అవకాశం**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులుగా లట్టుపల్లి మోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా భవాని వేణుగోపాల్, మన్సూర్ అలీ ఖాన్ ల పేర్లు గతంలో ప్రకటించిన సంగతి విధితమే. తాజాగా జిల్లా సహాయ కార్యదర్శిగా లక్కాకుల రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సాక్షి శ్రీశైలం,జిల్లా ప్రచార కార్యదర్శిగా నరసింహారెడ్డిని ప్రకటించారు.

# మృత్యువు ఒడిలా తయారైన
# షాద్ నగర్ పట్టణ చౌరస్తా..

## ప్రస్తుతం ఉన్న రోడ్లు ఏమాత్రం సరిపోని పరిస్థితి..

**షాద్ నగర్ చౌరస్తాలో నాలుగు వైపుల నుండి**

**నడిచే పాదాచారులకు వెంటనే పై వంతెనలు నిర్మించాలి..**

**పట్టణంలో నాలుగు వైపులా కూడా రోడ్డు విస్తరణ తప్పక చేయాల్సిందే..**

**మఠం ఋషికేష్ బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గత 20 సంవత్సరాల క్రితం షాద్ నగర్ ఇప్పుడున్న షాద్ నగర్ జనాభా పదింతలు పెరిగింది కాలానుగుణంగా జనాభా,వాహనాల రద్దీ స్కూల్లు,కాలేజీలు, బస్సులు,లారీలు వంటి ఎన్నో వాహనాలు నిత్యం రద్దీగా వెళ్తూ ఎన్నో యాక్సిడెంట్ పాలవుతున్న పరిస్థితి అలాగే హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నాం, ప్రతి కుటుంబంలో రెండు బైకులు ఒక కారు ఉండనే ఉన్నాయి కానీ వాటికి అనుగుణంగా రోడ్డు విస్తరణ,పైవంతనలు, ట్రాఫిక్ సిగ్నల్ ను పాటించడం వంటి ఎన్నో ఆధునీకరణకు అలవాటు పడని ప్రజానికం నేనంటే నేను ముందుగా వెళ్లాలని తొందరపాటు, అందులో రోడ్డు దాటే విద్యార్థులు, వ్యాపారస్తులు, లారీలు,మరెన్నో హెవీ లోడ్ వెహికల్స్ నిత్యం చౌరస్తాలో కనిపిస్తున్నాయి వాటన్నిటినీ దాటుకొని మనిషి రోడ్డు దాటడమంటే కత్తి మీద సాములాంటి పని ఎక్కడ చూసిన నిత్యం రద్దీగా ఉండే షాద్నగర్ పట్టణ చౌరస్తా వీధి వ్యాపారస్తులు,ఆటో జిప్ వాలాలు,ఇలా ఎన్నో రకాల వాహనాలు ప్రయాణించే సమయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో దుర్ఘటనలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోయారు కావున ఆర్ అండ్ బి,షాద్ నగర్ ఎమ్మెల్యే, ట్రాఫిక్ పోలీస్ అధికారులను మరియు ఇతర ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ యొక్క షాద్ నగర్ ట్రాఫిక్ అంశంపై చొరవ చూపి రోడ్డు యాక్సిడెంట్ బారిన పడకుండా ప్రజలను కాపాడాలని, హైదరాబాద్ నుండి మహబూబ్నగర్ రోడ్డువైపు కొత్త రోడ్డు వేసినా కూడా కొన్ని మరమ్మతుల కారణంగా మళ్ళీ గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రభుత్వం వెంటనే అంశంపై చర్చకు జరిపి పాదాచారులకు పై వంతెనలు నిర్మించేలా ప్రణాళిక చేపట్టాలని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ తమ యొక్క ప్రకటన ద్వారా తెలియజేశారు.

# షాద్ నగర్ పట్టణంలో ఈనెల14,15,16 న జరగబోయే కార్తీక కోటి దిపోత్సవ కార్యక్రమానికి

**ముఖ్య అతిధిగా శ్రీవర్ధన్ రెడ్డి ని ఆహ్వానించిన కమిటీ సభ్యులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**



పట్టణంలోని హాజీపల్లి రోడ్ లో ఈ నెల 14,15,16న ఛత్రపతి శివాజీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోయే కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగారం శ్రీనివాస్, వంశీ కృష్ణ,ప్యాట అశోక్,బర్మలి జంగయ్య,భరత్,చారి తదితరులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా గత సంవత్సరం నుండి షాద్ నగర్ పట్టణం లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి కార్తీక కోటి దీపోత్సవ వేడుకల్లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని, హిందూ ఐక్యతను చాటాలని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.

# ఎంపిఓ ని కలిసిన పీసా మొబిలైజర్స్



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 12,**



వాజేడు మండల పీసా మొబిలైజర్లు ఎంపిఓ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ లో కచ్చితంగా పీసా గ్రామసభలు నిర్వహించడం అభివృద్ధి కారిక్రమాలు నిర్వహించడం ప్రతి గ్రామ సభలో మన మార్కు ఉండాలని అలాగే బిర్సముండా జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని నిర్వహించాలని వినతిపత్రం లో కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పీసా మొబిలైజర్లు సమ్మయ్య,వెంకటేష్, రమేష్,గోవర్ధన్, సుశీల,జగదీశ్వరావు, రమేష్,లక్ష్మణ్, సత్యనారాయణ, రాజబాబు, పాల్గొన్నారు.

# బీసీ సేన జాతీయ అధ్యక్షుడు
# బర్క కృష్ణ పై తిరుగుబాటు

**ఇష్టారాజంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం**

**బీసీ సేన నాయకులు మేకల వెంకటేష్, కత్తి చంద్రశేఖర అప్ప, వరలక్ష్మి, స్రవంతి, పలని శ్రీనివాస్ తదితరులు హెచ్చరిక**

**- నియంతృత్వ పోకడలు కనిపిస్తున్నాయని విచారం**

**తప్పు చేయని వాళ్లపై సోషల్ మీడియాలో చర్యలు తీసుకున్నట్లు పేర్లు ప్రచారం చేయడం తగదు**

**షాద్ నగర్ నియోజకవర్గ బిసి సేన సమావేశంలో కీలక చర్చలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సొంతంగా జేబులోంచి డబ్బులు ఖర్చు పెట్టి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నాము..ఎలాంటి స్వార్థంతో ఆలోచించకుండా తమ కుటుంబాలను పక్కనపెట్టి సంఘం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు కదులుతున్నాం..కానీ సంఘంలో కొందరు తమను బానిసల్లా భావించి నియంతృత్వ పోకడలతో తమపై ఆజమహర్షి చలా ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి,నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ తదితరులు హెచ్చరించారు.బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ తీరుపై వారు తిరుగుబాటు జెండా ఎగరవేశారు. బుధవారం నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నాయకుల అత్యవసరం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డమీది రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య,వేలూరి వసంత,మమత, ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి,బుజ్జమ్మ, సింధూర,అనిత, సరస్వతి,మీడియా ఇన్చార్జి నరసింహులు బాలమని తదితరులు పెద్ద ఎత్తున హాజరై బీసీ సంఘం భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలను నియమ నిబంధనల ఏర్పాటు కోసమై అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో చర్చించిన అంశాలు తదితర ముఖ్య విషయాల అనంతరం మీడియాకు మేకల వెంకటేష్,కత్తి చంద్రశేఖర అప్ప స్రవంతి తదితరులు ప్రకటిస్తూ..స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను విమర్శించిన వారిపై తము కండన చేస్తే జాతీయ బీసీ సెల్ అధ్యక్షులు బర్క కృష్ణ నియోజకవర్గం కమిటీ సభ్యులను కొందరిని ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేస్తూ సోషల్ మీడియాలో వారి పేర్లను బహిర్గతం చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని బర్క కృష్ణ తీరును తప్పుపట్టారు.బిసి సేన చిన్న మొక్క నుంచి ఒక వృక్షం వరకు తీసుకువచ్చిన వాళ్ళపైనే బెదిరింపులకు దిగితే ఎలా అని ప్రశ్నించారు. అన్ని పార్టీలు నాయకులను ముఖ్యంగా బీసీ నాయకులను కలుపుకొని పోవాలని వాళ్లను గౌరవించాలని ప్రతి ఒక్క బీసీ నాయకుని రాజకీయ అభివృద్ధికి సహకరించాలని కానీ కొందరు ప్రజాప్రతినిధులపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు తదితర వ్యతిరేక ప్రకటనలు సరికావనీ పేర్కొన్నారు. తప్పు చేసినవారిని మందలించాల్సిన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ వారిని వెనుక వేసుకోవచ్చి తప్పు చేయని తమపై ఉద్దేశం పూర్వకమైన ప్రకటనలు చేస్తూ సంఘం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం దేనికి నిదర్శనమని అన్నారు. తప్పు చేసింది ఒకరైతే శిక్ష మరొకరికి ఇచ్చేలా జాతీయ అధ్యక్షులు భరత కృష్ణ వ్యవహార శైలి స్వార్థంగా ఉందని పేర్కొన్నారు. రాత్రింబవళ్లు బిసి సేన అభ్యున్నతికి కృషి చేశామని ఎవరో కొందరి మాటలు నమ్ముకుని మెజార్టీ శాతం సభ్యులను దూరం పెట్టుకుంటే నష్టపోయేది బర్క కృష్ణ అని వారు హెచ్చరించారు.బర్క కృష్ణ హెచ్చరికలకు తాము భయపడే ప్రసక్తే లేదని వారు ప్రకటించారు.ఈ సమావేశానికి కొంతమంది ముఖ్యులు వచ్చారని మరి కొంతమంది కూడా త్వరలోనే కలుసుకొని వారికి అన్ని విషయాలు వివరిస్తామని బిసి సేన సంఘంలో ఏం జరుగుతుంది. సంఘాన్ని ఎలా కాపాడుకోవాలో తమకు కూడా తెలుసని తాము బీసీ బిడ్డలమని బీసీ నినాదంతో సింహాలై గర్జించి బడుగు బలహీన వర్గ ప్రజలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

# రేపే జూబ్లీ ఫలితం



**నవంబర్ 12ప్రజావినికిడి,**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్ల లెక్కించేందుకు అధికారు లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11న జరిగిన ఎన్నికల ఫలితాలను వెల్లడించేందుకు వేదికగా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంను సిద్ధంచేశారు. పోలింగ్ లో సుమారు 48.49 శాతం ఓట్లు పోలయ్యా యి. డిస్ట్రిబ్యూషన్ కమ్ రిసెప్షన్ సెంటర్‌గా యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలోనే ఈ నెల 14న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ని ర్వహించేందుకు జిల్లా ఎన్నికల విభాగం ఏ ర్పాట్లు చేస్తుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఇప్పటికే పలు దఫాలుగా ఎలక్ష న్ స్టాఫ్ కు శిక్షణలు కూడా నిర్వహించారు. ఈపాటికే భద్రతను పటిష్టంచేసిన ఎన్నికల అ ధికారి కర్ణన్.. ఫలితాన్ని కూడా ఏలాంటి సం దేహాలకు తావులేకుండా వెల్లడించాలని ఏ ర్పాట్లు చేసినట్టు అధికారులు తెలిపారు.ఈ పోలింగ్‌లో మొత్తం పోలైన లక్షా 94 వేల 632 ఓట్లను 10 రౌండ్లుగా 42టేబుళ్ల మీద లెక్కించనున్నారు. ఒక్కో టేబుల్‌పై ముగ్గురు సిబ్బందిని నియమించారు. వీరిలో ఒకరు సూపర్ వైజర్, మరొకరు అసిస్టెంట్ సూపర్ వైజర్‌తో పాటు మరోకరు స హాయక సిబ్బందిని నియమించారు. పోలింగ్ స్టేషన్ల నెంబర్ 1 నుంచి 407 వరకు ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలను అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్ల సమక్షం లో తెరువనున్నారు. ఎన్నికల అధికారులు అంచనాలను తారు మారు చేస్తూ ఆవించిన ఓటింగ్ శాతానికి తక్కువగా పోలింగ్ శాతం నమోదు కావటంతో శుక్రవారం మధ్యాహ్నం మూడింటి కల్లా తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. పోలింగ్ స్టే షన్ల ఆవరణలో అమలు చేసిన వంద మీటర్ల ఆంక్షను శుక్రవారం కౌంటింగ్ సందర్భంగా కూడా అమల్లో ఉంటుందని ఎలక్షన్ వింగ్ అ ధికారులు చెబుతున్నారు. కౌంటింగ్ సెంటర్ లో పటిష్టమైన భద్రతతో పాటు సీసీ టీవీ కెమెరాలు, సాయుధ బలగాలతో మధ్య కోట్ల విజ య భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ స్ట్రాం గ్ రూమ్ నుంచి ఈవీఎంలను పైగా తీసుకువ చ్చి లెక్కించేందుకు కావల్సిన స్థాయిలో కౌం టింగ్ స్టాఫ్ ను నియమించినట్లు తెలిసింది.

# కర్ణంకుంటలో తండా లో
# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం..

**ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి పేదవాడి కళ నెరవేరుతుంది ఇందిరమ్మ ఇళ్లతో మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం,రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని..రంధి అనేదే ఉండదని గట్టి నమ్మకం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన మోహన్ కవిత దంపతుల్లో ఇప్పుడిదే సంబురం.రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో పుల్చర్ల కుంట గ్రామపంచాయతీ కర్ణం కుంట తండాలో విస్లావత్ మోహన్ కవిత నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తొలి ఇందిరమ్మ ఇల్లును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొబ్బరికాయ కొట్టి నూతన ఇల్లును ప్రారంభించారు. అనంతరం మోహన్ కవిత దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు.వారితో కలిసి భోజనాలు చేశారు.సొంత చెల్లెలు ఇంటి గృహప్రవేశనికి వచ్చిన ఆనందం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.తాండవాసులతో కలిసి డాన్స్ స్టెప్పులతో అదరగొట్టారు.మిగతా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందన్నారు.గత ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించిన పాపాన పోలేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.త్వరలో ఈ తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్,గంగన ముని సత్తయ్య,మాజీ కిషన్ నగర్ మాజీ ఎంపీటీసీ పవన్.కావలి శ్రీశైలం,రమేష్,రాజ్,సంజు,డాక్య, సంతోష్,గణేష్, పాండు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ మరియు రాంకీ అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హైదరాబాద్:నవంబర్ 12ప్రజావినికిడి,**



హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు హయత్‌నగర్ వార్డు కార్యాలయంలో శానిటేషన్ మరియు రాంకీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో శానిటేషన్ విభాగం పట్ల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు అధికమవుతున్నాయని, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడం, అలాగే రాంకీ సిబ్బంది డంపింగ్ యార్డుల వద్ద చెత్తను సమయానికి తొలగించకపోవడం వలన డివిజన్‌లోని పలు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరుగుతూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికుల హాజరును కఠినంగా పర్యవేక్షించి నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సహకారంతో పరిశుభ్రమైన హయత్‌నగర్‌గా మారేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరుతూ, పరిశుభ్రతలో ఎటువంటి లోపం రానీయకుండా రాంకీ సిబ్బంది మరియు శానిటేషన్ విభాగం సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈ సమావేశం లో శానిటేషన్ డీ.ఇ.నీలిమ , ఎస్ . ఎస్.చంద్ర శేఖర్, జవాన్ రాంచందర్,సూపెర్వైసోర్లు మధు, నగేష్, రాజ్ కుమార్, మల్లేష్,శ్రవణ్, రాంకీ సూపెర్వైసోర్లు రమేష్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల గుంతలను పూర్చండి...

## అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు దుడ్డేలా నరేష్ ఆవేదన



**అనంతగిరి: నవంబర్ 12ప్రజావినికిడి,** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పనుల సందర్భంగా వివిధ గ్రామాల్లో రోడ్లపై తవ్విన గుంతలను ఇప్పటివరకు పూడ్చకపోవడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు దుడ్డేలా నరేష్ అన్నారు. బుధవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా తీసిన గుంతలు రాత్రి వేళలో స్పష్టంగా కనిపించక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని ఆయన తెలిపారు.వివిధ గ్రామాల్లో సీసీ రహదారులు దెబ్బతినడంతో ప్రజలు నిత్యవసరాల కోసం కూడా రాత్రి వేళలో ప్రయాణించడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలకు లక్షలు డబ్బులకు కక్కుర్తి పడి సీసీ రోడ్లన్నీ గుల్ల గుల్ల చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా.ప్రభుత్వం మరియు మిషన్ భగీరథ అధికారులు గ్రామ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రోడ్ల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని నరేష్ డిమాండ్ చేశారు.

# హమాలి చార్జీలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి.



**అనంతగిరి నవంబర్ 12ప్రజావినికిడి,** )ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది.ఇప్పటికే అన్ని కేంద్రాలు ప్రారంభం కాగా కేంద్రాల్లో విక్ర యించడానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులకు హమాలీ ఛార్జీలు ఎంత చెల్లిస్తారని దానిపై ఇంకా స్పష్టతనివ్వలేదు. ధాన్యం సంచుల్లో నింపి. లోడింగ్ చేయడానికి హమాలీలు ఒక్కో చోట ఒక్కో విధంగా తీసుకుంటున్నారు. ఎక్కువ మేర రూ. 25 నుంచి రూ. 35 వరకు డిమాండ్ చేస్తున్నారు. గతంలో రైతు హమాలీ ఛార్జి చెల్లిస్తే తర్వాత వారి ఖాతాకు నగదు జమ చేస్తామని గత ప్రభుత్వం చెబుతూ వచ్చింది. ఇప్పటి వరకు ఏ రైతుకూ ఒక్క రూపాయి జమ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఇస్తుందా అని రైతులు ఎదురు చూశారు. హమాలీ ఛార్జి భరిం చిన రైతులకు ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వక పోవడంతో ఈసారి సైతంతామే భరించుకోవాల్సిందేనని రైతులు ఆవేదన చెందుతున్నారు. సన్నాలకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ఖరీఫ్లో సన్నాలు సాగు చేసి ప్రైవేటు వ్యక్తులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిం చనున్నారు. ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తే వారే హమాలీ, సుతిలీ కేంద్రాల్లో రైతులే భరించాలి. ప్రభుత్వం హమాలీ ఛార్జీలు చెల్లిస్తే బాగుంటుందని పలువురు రైతులు కోరుతున్నారు..

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

## సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి

సంగారెడ్డి,**నవంబర్ 12ప్రజావినికిడి,** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర



జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతున్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# వేములవాడలో దర్శనాలు నిలిపివేత

## ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

వేములవాడ **నవంబర్ 12ప్రజావినికిడి,** ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు
రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

## జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం

సూర్యాపేట,**నవంబర్ 12ప్రజావినికిడి,**
ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ. 90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷–గ్గ÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# ఈ నెల 21లోగా హాజరవుతా...

## సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్

**నవంబర్ 12ప్రజావినికిడి,**
అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత జగన్ ఈ నెల 21వ తేదీలోగా హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ఎదుట హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన మెమోను జగన్ ఉపసంహరించుకున్నారు.



వివరాల్లోకి వెళితే, అక్టోబర్‌లో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక నవంబర్ 14న కచ్చితంగా వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. ఈ గడువు సమీపిస్తున్న వేళ, ఈ నెల 6న వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఆయన మెమో దాఖలు చేశారు.
మంగళవారం ఈ మెమోపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్‌కు మినహాయింపు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి విచారణకు ఆయన హాజరుకావాల్సిందేనని స్పష్టం చేస్తూ కౌంటర్ దాఖలు చేసింది.
దీనిపై జగన్ తరఫు న్యాయవాది జి. అశోక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... హైకోర్టు గతంలోనే ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరమనే ఉద్దేశంతోనే మినహాయింపు కోరామని, అంతేకానీ కోర్టుకు హాజరయ్యేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.
అనంతరం, తాము ఈ నెల 21వ తేదీలోగా కోర్టు ముందు హాజరవుతామని పేర్కొంటూ కొత్త మెమో దాఖలు చేస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, గతంలో దాఖలు చేసిన మినహాయింపు మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# జగన్ హయాంలో అంతా విధ్వంసమే

### తమది పేదల ప్రభుత్వం

### పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

### దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు



అన్నమయ్య, **నవంబర్ 12ప్రజావినికిడి,** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు
ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహా ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ౹÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహాప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

**నవంబర్ 12ప్రజావినికిడి,**
ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళు ,, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్



ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో

కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ది చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ది చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

--------

# ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

## టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ -పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్

న్యూఢిల్లీ, **నవంబర్ 12ప్రజావినికిడి,**
ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్




సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

# ఆచార్య కొలకలూరి ఇనాక్ కి గురజాడ పురస్కారం

## 30న ప్రదానం చేయనున్నట్లు కమిటీ నేతల వెల్లడి

విజయనగరం,**నవంబర్ 12ప్రజావినికిడి,**



ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మీగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయి లో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంధ్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

# ఏపీ పర్యటనకు ప్రధాని మోదీ

**ఈ నెల 19న శ్రీసత్యసాయి జిల్లాకు ప్రధాని రాక**

**సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్న మోదీ**

**ఈ నెల 22న సత్యసాయి వర్సిటీలో స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి**

**ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము తిరుచానూరు సందర్శన**

**నవంబర్ 12ప్రజావినికిడి,**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోమారు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ నెల 19న ఆయన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి రానున్నారు. పుట్టపర్తి సత్యసాయి శత జయంత్యుత్సవాలలో పాల్గొనేందుకు మోదీ ఏపీకి వస్తున్నారు. ఉదయం 9 గంటలకు పుట్టపర్తికి రానున్న ప్రధాని.. వేడుకల్లో పాల్గొని రెండు గంటల తర్వాత తిరిగి వెళ్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

మరోవైపు, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా ఆంధ్రప్రదేశ్ కు రానున్నారు. సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఈ నెల 22న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాష్ట్రానికి రానున్నారు. ఈ నెల 23న జరిగే స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు,



పలువురు ఇతర రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు పాల్గొంటారు.

**హిల్ వ్యూ స్టేడియంలో ఉత్సవాలు..**

సత్యసాయి శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెల 13 నుంచి 23 వరకు పది రోజుల పాటూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. జయంతి ఉత్సవాలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వేడుకల ఏర్పాట్లపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తాజాగా మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అజయ్‌జైన్ పాల్గొన్నారు. అనంతరం స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీతో కలిసి మంత్రి అనగాని ప్రసాద్ పరిశీలించారు.

**తిరుచానూరుకు రాష్ట్రపతి ముర్ము..**

ఈ నెల 17 నుంచి 25 తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ అధికారులు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పరిసరాలతో పాటు పద్మసరోవరం, హోల్డింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈవో సూచించారు. దాదాపు 600 మంది పోలీసులు, 700 మంది టీటీడీ సెక్యూరిటీ , 900 మంది శ్రీవారి సేవకులు, 2 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు సేవలు అందిస్తారని ఈవో తెలిపారు.

# తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఇవో

## ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు -మాజీమంత్రి దేవినేని విమర్శలు



అమరావతి, **నవంబర్ 12ప్రజావినికిడి, జూ:** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు.

# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు లేనట్లేనా!



2026 ఐపీఎల్ ప్రారంభానికి ఐదు నెలల సమయం ఉన్నా, రోజుకో కొత్త వార్త బయటకు వస్తోంది. ఇన్ని రోజులు ఆటగాళ్ల రిటెన్షన్, ట్రేడింగ్ గురించి వార్తలు రాగా తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం గ్రౌండ్ మ్యాచ్‌లకు సంబంధించి ఓ ప్రచారం జరుగుతోంది. వచ్చే సీజన్‌లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్‌లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడడానికి అనుమతి లభించకపోవచ్చని సమాచారం.ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా, 2025 జూన్ 04న బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందారు. దీంతో స్టేడియం సామర్థ్యం, ప్రేక్షకుల భద్రతపై అనేక అనమానాలు తలెత్తాయి. అప్పట్నుంచి చిన్నస్వామిలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఒక్కటి కూడా నిర్వహించలేదు. అంతేకాకుండా వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లోనూ చిన్నస్వామి స్టేడియాన్ని పరిగణలోకి తీసుకోలేదు.దీంతో ఐపీఎల్ నిర్వాహకులు కూడా వచ్చే సీజన్‌కు చిన్నస్వామిలో మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని తెలుస్తోంది. ఐపీఎల్ అనగానే ప్రతీ మ్యాచ్‌కూ స్టేడియం హౌస్‌ఫుల్ అవుతుంది. అందుకే ప్రేక్షకుల భద్రతా దృష్ట్యా నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందట. దీంతో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్‌లను వేరే స్టేడియానికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.వచ్చే సీజన్‌లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్‌లన్నీ పుణె స్టేడియంలో ఆడే ఛాన్స్ ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ఎమ్‌సీఏ సెక్రటరీ కమలేశ్ పిసల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అయితే డిసెంబర్‌లో జరగనున్న మినీ వేలం తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు.'ఈ విషయం ప్రస్తుతానికి చర్చల దశలోనే ఉంది, ఇంకా కన్ఫార్మ్ కాలేదు. గత సీజన్‌లో తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో ఆర్సీబీకి అనుమతి నిరాకరించే ఛాన్స్ ఉంది. అందుకే వాళ్లు ఒక స్టేడియం కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే పుణె స్టేడియంలో హోం గ్రౌండ్ మ్యాచ్‌లు నిర్వహించుకునేలా మేం వాళ్లకు ఈ ఆఫర్ ఇచ్చాము. వాళ్లు ఇతర స్టేడియాలను కూడా చూస్తున్నారు. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. దీనిపై మినీ వేలం ముగిసిన తర్వాతే స్పష్టత వస్తుంది. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, పుణె స్టేడియం ఆర్సీబీ హోం మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖాయమవుతుంది' అని పిసల్ మీడియాకు వెల్లడించారు. ఇది ఆర్సీబీ ఫ్యాన్స్‌ను నిరాశ పర్చే వార్త. ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. అక్కడి ఫ్యాన్స్ అంతా ఆర్సీబీ హోం మ్యాచ్‌లకు వేల సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి వచ్చి ఎంకరేజ్ చేస్తుంటారు. ఒకరకంగా ఆర్సీబీకి కూడా సొంత అభిమానులే బలం. కానీ ఇప్పుడు పుణెకు మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే మాత్రం కర్ణాటకలో ఉన్న లోకల్ అభిమానులు మాత్రం నిరాశ చెందడం పక్కా!

# టీమిండియా టెస్ట్ టీం ఎంపికపై విమర్శలు



నవంబర్ 14 నుంచి దక్షిణాఫ్రికాతో స్వదేశంలో టీమిండియా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే.. ఈ జట్టులో కెప్టెన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్,చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లకు ఇష్టమైన ఆటగాళ్లను మాత్రమే తీసుకున్నారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రకటించిన జట్టు నుంచి ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు. భారత క్రికెట్ టీంలో అత్యంత ఆటగాళ్లలో ఒకరైన రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో పునరాగమనం చేయబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తీవ్రమైన గాయం తర్వాత ఇది అతని తొలి అంతర్జాతీయ సిరీస్ అవుతుంది. సెలెక్టర్లు అతనిపై పూర్తి విశ్వాసం ఉంచి, అతన్ని జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. గాయం నుంచి కోలుకున్న తర్వాత, పంత్ దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి 90 పరుగులు చేశాడు. ఇది అతని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది. అతని పునరాగమనం టీం ఇండియా బ్యాటింగ్, వికెట్ కీపింగ్ లైనప్ రెండింటినీ బలోపేతం చేసింది. ఇటీవల వికెట్ కీపర్‌గా పనిచేసిన ధ్రువ్ జురెల్ ఇప్పుడు ఈ సిరీస్‌లో బ్యాట్స్‌మన్‌గా జట్టులో భాగం కానున్నాడు. బౌలింగ్ విభాగంలోకి ఆకాశ్‌దీప్ ప్రవేశించాడు. దీంతో నలుగురు స్పిన్నర్లతో కలయిక బాగుంటుంది. బౌలింగ్ విభాగంలో స్వల్ప మార్పులు చేశారు. సెలెక్టర్లు బౌలింగ్ విభాగంపై తమ నమ్మకాన్ని నిలుపుకున్నారు. దేశీయ క్రికెట్‌లో,ఇండియా ఏ తరపున స్థిరమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఆకాష్‌దీప్‌ను ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో జట్టులోకి తీసుకున్నారు.

# గుజరాత్ టీంలో 9మందికి వీడ్కోలు!



2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో నిలిచి ప్లేఆఫ్‌లకు చేరుకున్న గుజరాత్ టైటాన్స్ జట్టు.. ఐపీఎల్ 2026 వేలానికి ముందు అంటే నవంబర్ 15న జగరబోయే రిటెన్షన్‌కు సిద్ధమైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, రషీద్ ఖాన్ జట్టుకు ప్రధానాంశంగా ఉంటారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ పర్స్ బ్యాలెన్స్‌ను నిర్వహిస్తూనే, జట్టును మరింత బలోపేతం చేయడానికి %+u% కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలు ట్రేడ్ పుకార్లు, కొందరు ఆశించినంతగా రాణించని ఆటగాళ్లపై దృష్టి సారించినందున, మినీ-వేలానికి ముందు ఫ్రాంచైజీ కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 2025లో 15 మ్యాచ్‌లలో 50 సగటు, 155.88 స్ట్రైక్ రేట్‌తో 650 పరుగులు చేసి జట్టుకు గుండెకాయలా నిలిచాడు. అతనితో పాటు, సాయి సుదర్శన్ స్థిరమైన ఫామ్, రషీద్ ఖాన్ మ్యాచ్ విన్నింగ్ స్పెల్స్ గుజరాత్ ప్రణాళికల్లో కీలకం. నమ్మదగిన బౌలర్లు మొహమ్మద్ సిరాజ్, కగిసో రబాడాలను కూడా రిటైన్ చేసుకునే అవకాశం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. తద్వారా జీటీ తమ వేలం వ్యూహంలో దేశీయ-విదేశీ ఆటగాళ్ల సమతుల్య మిశ్రమాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. గుజరాత్ టైటాన్స్‌కు సంబంధించి ట్రేడ్ విండోలో అనేక చర్చలు జరిగాయి. తమిళనాడు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను తిరిగి సొంతగడ్డకు తీసుకురావాలని చెన్నై సూపర్ కింగ్స్ ( తీవ్ర ఆసక్తి చూపినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే, ప్లేయర్ స్వాప్, ఆల్-క్యాష్ డీల్‌తో సహా చెన్నై నుంచి వచ్చిన అనేక ఆఫర్‌లను గుజరాత్ తిరస్కరించినట్లు సమాచారం. ప్రస్తుతానికి, సుందర్ గుజరాత్ జట్టులో ముఖ్యమైన భాగంగానే ఉన్నాడు. గుజరాత్ టైటాన్స్ రిటైన్ చేసుకోబోయే, రిలీజ్ చేసే అవకాశం ఉన్న ఆటగాళ్లు (అంచనా)..గుజరాత్ టైటాన్స్ ప్రాబబుల్ రిటైన్డ్ ప్లేయర్స్: శుభమాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ , రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్. అర్షద్ ఖాన్, సాయి కిషోర్, షారుఖ్ ఖాన్, కగిసో రబడా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, ఇషాంత్ శర్మ, రాహుల్ తెవాటియా, అనుజ్ రావత్, మహిపాల్ లోమ్రోర్.గుజరాత్ టైటాన్స్ ప్రాబబుల్ రిలీజ్డ్ ప్లేయర్స్: కుసల్ మెండిస్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దసున్ షనక, గెరాల్డ్ కోయెట్జీ, గుర్నూర్ సింగ్ బ్రార్, కరీంజనత్,కుమార్ కుషాగ్రా, నిశాంత్ సింధు, జయంత్ యాదవ్.

# మరో ఐసీసీ టోర్నీలో ఆడనున్న కోహ్లీ, రోహిత్..



భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త! క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటింగ్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ తర్వాత కూడా ఒక కీలక ఐసీసీ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు కేవలం 2027 వన్డే ప్రపంచ కప్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారని భావిస్తున్న తరుణంలో, వారి కెరీర్ ప్రణాళికలు అంతకు మించి కూడా కొనసాగవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఐసీసీ వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంటే, ఐసీసీ వన్డే సూపర్ లీగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇదే నిజమైతే, రోహిత్, కోహ్లీలు మరో ఐసీసీ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉందన్నమాట. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 50 ఓవర్ల ఫార్మాట్‌పై ఆసక్తిని పునరుద్ధరించడానికి వన్డే సూపర్ లీగ్‌ను తిరిగి ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఇటీవలి త్రైమాసిక సమావేశంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చింది. 2023 ప్రపంచ కప్ తర్వాత నిలిపివేసిన ఈ లీగ్‌ను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి అడుగు. ముఖ్యంగా, భారతదేశంలో జరిగిన 2023 ప్రపంచ కప్‌కు క్వాలిఫికేషన్ మార్గంగా ఐసీసీ 2020లో వన్డే సూపర్ లీగ్‌ను ప్రారంభించింది. 12 పూర్తి స్థాయి సభ్యులు, నెదర్లాండ్స్‌తో సహా 13 జట్లతో కూడిన ఈ లీగ్, అంతర్జాతీయ కట్టుబాట్ల కారణంగా కేవలం ఒక సైకిల్ తర్వాత నిలిపివేశారు. వన్డే సూపర్ లీగ్ సమయంలో, ప్రతి జట్టు నాలుగు హోమ్, నాలుగు విదేశీ సిరీస్‌లతో సహా మొత్తం ఎనిమిది మూడు మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. టాప్ ఏడు జట్లు 2023 ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన జట్లు అదనపు క్వాలిఫైయర్స్‌లో పోటీపడతాయి. అయితే, టీ20 క్రికెట్ వృద్ధి, ఫ్రాంచైజీ లీగ్‌ల ఆధిపత్యం పెరగడం వల్ల అంతర్జాతీయ క్యాలెండర్‌లో ఇతర ఫార్మాట్‌లకు తక్కువ స్థానం లభించింది. ఐసీసీ కొత్తగా సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలని యోచిస్తోంది. సవరించిన ఫార్మాట్‌లో, టీ20 టోర్నమెంట్‌లతోపాటుగా విండోలను సర్దుబాటు చేయవచ్చు. ఇది అన్ని దేశాలకు మరింత సమతుల్యమైన ఆట వాతావరణాన్ని అందిస్తుంది. ముఖ్యంగా, పునరుద్ధరించిన ఈ లీగ్‌ను 2031 వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా క్వాలిఫికేషన్ మార్గంగా ఉపయోగించే అవకాశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలనే ఐసీసీ ప్రతిపాదనలో ఎన్ని జట్లు పాల్గొంటాయనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అయితే, ఈ లీగ్ 2028 నుంచి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ చొరవ 50 ఓవర్ల క్రికెట్‌కు పూర్తిగా ప్రత్యామ్నాయం కాకుండా, దానికి బలమైన నిర్మాణాన్ని అందించడం ద్వారా దాని ఔచిత్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఒక అధికారి తెలిపారు. ఈ చర్చలు జరుగుతున్నప్పటికీ, పాలక మండలి ప్రస్తుతం ప్రపంచ కప్ ఫార్మాట్‌ను 14 జట్లకు మించి విస్తరించడాన్ని పరిశీలించడం లేదు. గత ఎడిషన్లలో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి.రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్, వన్డే ప్రపంచ కప్ 2023లో రన్నరప్‌గా నిలిచింది. గ్రూప్ దశలో అద్భుతంగా ఆడి, నాకౌట్ దశకు అజేయంగా చేరుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించింది. అయితే, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా చేతిలో జట్టు ఓటమి పాలైంది. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి రెండు స్థానాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నిలిచారు. కోహ్లీ 11 మ్యాచ్‌లలో 95.62 సగటు, 90.32 స్ట్రైక్ రేట్‌తో 765 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కూడా గెలుచుకున్నాడు. రోహిత్ 11 మ్యాచ్‌లలో 54.27 సగటు, 125.95 స్ట్రైక్ రేట్‌తో 597 పరుగులు చేశాడు. అతని పేరిట ఒక సెంచరీ ఉంది.

# జడేజా, శాంసన్ ట్రేడ్‌కు బ్రేకులు వేసిన ఐపీఎల్ రూల్



ఐపీఎల్ 2026 రిటెన్షన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో, మినీ వేలానికి ముందు తమ స్క్వాడ్‌లలో మార్పులు చేయడానికి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్ చర్చల్లో ఉన్నాయి. నవంబర్ 15 రిటెన్షన్‌లకు చివరి రోజు కావడంతో, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ట్రేడ్ నియమాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఈ వ్యవస్థ జట్లను ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్లను ట్రేడ్ చేయడానికి అనుమతిస్తుంది. అయితే నిష్పాక్షికత, ఆటగాడి సమ్మతి, ఆర్థిక పారదర్శకతను ఇది నిర్ధారిస్తుంది. ఫ్రాంచైజీలు తాము ఆసక్తి ఉన్న ఆటగాళ్లపై వివిధ ఫ్రాంచైజీలతో చర్చలలో పాల్గొనడానికి స్వేచ్ఛగా ఉన్నప్పటికీ, ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఉదాహరణకు, ఒక ట్రేడ్ డీల్‌లో సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడానికి వీలవుతుంటే, రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్‌లో చేరడానికి ఇష్టపడకపోతే, అతన్ని బలవంతం చేయలేరు. 2026 ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్, ఇందులో పాలుపంచుకునే అన్ని పార్టీలకు సమానంగా ఉంటుంది. విదేశీ ఆటగాళ్లకు ఏదైనా ట్రేడ్‌కు ముందు వారి స్వదేశీ బోర్డుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (%చీూజ%) అవసరం. ఫిట్‌నెస్, ఫీజు సమ్మతి: ఆటగాళ్లు వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. ట్రేడ్ ఆమోదించడానికి ముందు రెండు ఫ్రాంచైజీలు అన్ని లీగ్ ఫీజులను పరిష్కరించాలి. అధికారిక ట్రేడింగ్ విండోలో జట్లు అపరిమిత ట్రేడ్‌లను చేయవచ్చు. %దీజజ×% పర్యవేక్షణ: బోర్డు ఖరారైన అన్ని ట్రేడ్‌లను నిర్ధారిస్తుంది, ప్రకటిస్తుంది, పారదర్శకతను నిర్వహిస్తుంది. ఒక సీజన్‌కు ఒక ట్రేడ్: ఒక ఆటగాడిని ఒక నిర్దిష్ట సీజన్‌లో ఒక్కసారి మాత్రమే ట్రేడ్ చేయవచ్చు. ట్రేడ్ విండో కాలపరిమితి: ట్రేడ్ విండో ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే తెరుచుకుంటుంది. వేలానికి ఒక వారం ముందు వరకు కొనసాగుతుంది. ఆటగాడు అధికారిక సమ్మతి పత్రంపై సంతకం చేయకుండా ట్రేడ్ జరగదు. అమ్ముతున్న, కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు ట్రేడ్‌కు, దాని నిబంధనలకు పరస్పరం అంగీకరించాలి. ప్రతి ట్రేడ్‌కు అది చెల్లుబాటు కావడానికి ముందు బీసీసీఐ అధికారిక ఆమోదం అవసరం. కొనుగోలు చేసే ఫ్రాంచైజీ మొదట మరొక జట్టు నుంచి ఆటగాడి కోసం బీసీసీఐకి 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' పంపుతుంది. ఆ తర్వాత బీసీసీఐ ఆటగాడి ప్రస్తుత ఫ్రాంచైజీకి తెలియజేస్తుంది. దానికి స్పందించడానికి 48 గంటల సమయం ఉంటుంది. అంగీకరించినట్లయితే, ఆటగాడికి సమ్మతి పత్రం పంపబడుతుంది. ఒకసారి సంతకం చేసి, బీసీసీఐ కి సమర్పించిన తర్వాత, ట్రేడ్ చర్చలు అధికారికంగా ప్రారంభమవుతాయి. కొత్త జట్టు అధిక జీతం ఆఫర్ చేస్తే, అదనపు మొత్తం ఆటగాడు, అమ్ముతున్న ఫ్రాంచైజీ మధ్య విభజించబడుతుంది. జీతం కోత ఉంటే, ఆటగాడు రాతపూర్వకంగా అంగీకరించాలి. బీసీసీఐ ఆమోదం అవసరం. మొత్తం లీగ్ ఫీజును సమయానికి చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఏవైనా మొత్తాలు ట్రేడ్‌ను నిరోధించవచ్చు. నిబంధనల ఉల్లంఘనలు, ఆసక్తి వైరుధ్యాలు లేదా అక్రమాలను కనుగొంటే బీసీసీఐ ట్రేడ్‌లను రద్దు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు. వేలం సమతుల్యతను కొనసాగించడానికి ప్రతి ట్రేడ్ తర్వాత ఫ్రాంచైజీ పర్స్ విలువ దానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది.


# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్



నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు



భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.




# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!





# న్యాయపరమైన చిక్కుల్లో దుల్కర్ సల్మాన్ 'కాంత' చిత్రం



ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా, టాలీవుడ్ స్టార్ రానా దగ్గుబాటి సహ నిర్మాతగా వ్యవహరించిన 'కాంత' చిత్రం విడుదలకు ముందే న్యాయపరమైన వివాదంలో చిక్కుకుంది. తమిళ చిత్ర పరిశ్రమ తొలి సూపర్‌స్టార్‌గా ఖ్యాతి పొందిన ఎం.కె. త్యాగరాజ భాగవతార్ జీవితం ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. అయితే, ఈ చిత్రంలో తమ తాతగారిని అవమానకరంగా, వాస్తవాలకు విరుద్ధంగా చూపించారని ఆరోపిస్తూ ఆయన మనవడు త్యాగరాజన్ (64) చెన్నై సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, దుల్కర్ సల్మాన్, చిత్ర నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన 'కాంత' చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తమిళనాడు ప్రభుత్వ రిటైర్డ్ జాయింట్ సెక్రటరీ అయిన పిటిషనర్ త్యాగరాజన్ తన పిటిషన్‌లో పలు కీలక అంశాలను లేవనెత్తారు. ప్రముఖుల జీవిత కథలను సినిమాగా తీయాలంటే వారి చట్టపరమైన వారసుల నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సినిమాలో పాత్రల పేర్లు మార్చినప్పటికీ, ప్రజలు సులభంగా ఇది ఎవరి కథో గుర్తుపట్టగలరని ఆయన పేర్కొన్నారు. సినిమాలో తన తాత ఎం.కె. త్యాగరాజ భాగవతార్ అనైతిక జీవితం గడిపినట్లు, కంటి చూపు కోల్పోయి, చివరి రోజుల్లో అప్పుల ఊబిలో కూరుకుపోయి మరణించినట్లు చిత్రీకరించారని త్యాగరాజన్ ఆరోపించారు. "మా తాతకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. ఆయనకు సొంత బంగ్లా, ఖరీదైన కార్లు ఉండేవి. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా చూపించడం సరికాదు" అని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన చెన్నై సివిల్ కోర్టు, నవంబర్ 18లోగా దీనిపై వివరణ ఇవ్వాలని దుల్కర్ సల్మాన్, రానాకు చెందిన నిర్మాణ సంస్థతో పాటు ఇతర ప్రతివాదులను ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

# మందాకిని... 'గ్లోబ్ ట్రాటర్' నుంచి ప్రియాంక చోప్రా డైనమిక్ లుక్

సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్... సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'గ్లోబ్ ట్రాటర్' సినిమా నుంచి ఓ అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. ఈ చిత్రంలో 'మందాకిని' అనే పాత్రలో ప్రియాంక కనిపించనున్నారు.(ఆమె వస్తోంది... ఆమే మందాకిని) అనే క్యాప్షన్‌తో దర్శకుడు రాజమౌళి తన సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613